విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 21 ఆగస్టు 2024

8 పేజీలు

ప్రభుత్వ భూములు కాపాడాలి

- సీసీఎల్ఏ జయలక్ష్మి సూచన
- 'భూముల ఫ్రీహోల్డ్' పైలెట్ ప్రాజెక్టుగా 'కనిగిరి'

విశాలాంధ్ర - కనిగిరి :

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి కోరారు. మండలంలో మంగళవారం భూముల ఫ్రీహోల్డ్ ప్రక్రియను సీసీఎల్ఏ పరిశీలించారు. శంఖవరం గ్రామంలోని సర్వే నెం.562/4లోని భూములను ఆయన పరిశీలించారు. ఆ భూముల రైతులతోనూ, పరిసర వ్యవసాయదారులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. వీటికి సంబంధించిన వివరాలను అధికారులు ఈ సందర్భంగా సి.సి.ఎల్.కు వివరించారు. అనంతరం ఆర్.డి.ఓ. కార్యాలయంలో అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్‌కు సంబంధించిన ఫైళ్లను, దీనికి అనుసరించిన విధానాన్ని ఆమె పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే 'రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్న నేపథ్యంలో పాత వెరిఫికేషన్‌లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని ఏ విధంగా సరిచేయాలనే అంశాలపై సిబ్బందికి ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూములు ఎట్టిపరిస్థితులలోనూ ఆక్రమణకు గురికాకుండా చూడాలని అధికారులకు సి.సి.ఎల్.ఏ. స్పష్టం చేశారు. భూముల ఫ్రీహోల్డ్ పరిశీలనకు కనిగిరి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరాములు, తహసీల్దార్ అశోక్ రెడ్డి, మండల సర్వేయర్ వైష్ణవి, ఇతర అధికారులు ఉన్నారు.

శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేయాలి

ఎస్పీని కోరిన టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ దామోదర్‌ని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మంగళవారం కలిశారు. ప్రకాశం జిల్లాలో శాంతి భద్రతలు పటిష్ఠంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, అసాంఘిత కార్యకలాపాలను అరికట్టాలని విజ్ఞప్తి చేసినట్లు నూకసాని తెలిపారు.

'వెలిగొండ ప్రాజెక్టు'పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విశాలాంధ్ర - అద్దంకి :

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం గురించి మాట్లాడే కనీస అర్హం కూడా జగన్‌కు లేదని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. మంగళవారం మంత్రి గొట్టిపాటి పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును అనధికార ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం చేశారని తెలిపారు. నాడు చంద్రబాబు, టీడీపీ నేతలు అంతా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి అధికార ప్రాజెక్టుగా గెటిట్ నోటిఫికేషన్ ఇప్పించారని గుర్తు చేశారు. అధికారంలో ఉండి జగన్ రెడ్డి చేయాల్సిన పనిని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి చేసింది. దీనికి జగన్ మోహన్ రెడ్డి నిజంగా సిగ్గుపడాలని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డికి స్వప్రయోజనాలు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలను అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు.

- ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద లేదు

జగన్ మోహన్ రెడ్డికి ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద లేదని మంత్రి

గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే అమర్చలేని అసమర్థుడు జగన్, అలాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతారా అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే రాష్ట్రంలోని ప్రతీ ఒక్క సాగు నీటి ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని అంటారు. అలాంటి వాటని జగన్ రెడ్డి తన హయాంలో గాలికి వదిలేశాడని చెప్పారు. ఇకనైనా రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని, రాష్ట్ర ప్రజలకు మంచి చేసేలా మసులుకోవలని హితవు పలికారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కోరిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : పాఠశాలల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేసి ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తీసుకురావాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. మానవ వనరుల అభివృద్ధి ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అమరావతిలోని సచివాలయంలో మంగళవారం మంత్రి ఛాంబర్‌లో కలిసినట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక విలేకరులతో ఏలూరి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో విద్య వ్యవస్థకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను అంధకారంలోకి నెట్టిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు నాడు నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని ధ్వజమెత్తారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోగా అనేక పాఠశాలను మూసివేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయని ప్రధానంగా సరిపడ తరగతి గదులు లేక, మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీ గోడలు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మార్టూరు మండలంలో 3, యద్దనపూడి మండలంలో 1 మొత్తం నాలుగు ఎయిడెడ్ స్కూల్స్ ఉన్నాయన్నారు. మార్టూరు మండలంలో కోనంకి గ్రామంలోని ఏయిడెడ్ ప్రాథమికొన్నత పాఠశాలలో రేకుల షెడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు.

2లో

గంజాయి ముఠా గుట్టురట్టు

టోల్‌గేట్ వద్ద 50కేజీల గంజాయి స్వాధీనం

టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో గంజాయి తరలిస్తున్న వాహనాన్ని టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు సమాచారం అందటంతో టోల్ ప్లాజా వద్ద సింగరాయకొండ సీఐ సీహెచ్ హజరత్తయ్య టంగుటూరు ఎస్ఐ పున్నారావుతో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

- విశాలాంధ్ర, టంగుటూరు :

విస్తారంగా కంది సాగు

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరు తడి పంటలైన మిర్చి, పత్తికి ప్రత్యాయ్నామయంగా రైతులు కందిసాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఆగస్టు నెల వచ్చిన మండలంలో సరైన వర్షపాతం లేకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఊతం ఇస్తుండడంతో రైతులు కంది సాగుకు ముందుకు సాగుతున్నారు.

- విశాలాంధ్ర, ముండ్లమూరు

3లో

గంజాయి ముఠా గుట్టురట్టు

టోల్‌గేట్ వద్ద 50కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - టంగుటూరు : టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో గంజాయి తరలిస్తున్న వాహనాన్ని టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు సమాచారం అందటంలో టోల్ ప్లాజా వద్ద సింగరాయకొండ సీఐ సీహెచ్ హజరత్తయ్య టంగుటూరు ఎస్ఐ పున్నారావుతో కలిసి వాహనాను తనిఖీ చేశారు. వైజాగ్ నుంచి బెంగుళూరుకు వెళుతున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేవీ 45 ఏ 35 14 టాటా ఇంట్రో వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు 50 కేజీల గంజాయి పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని వాహనాన్ని అదుపులోకి తీసుకొని టంగుటూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. గంజాయి సరఫరా చేస్తున్న ముఠా బెంగుళూరు నుంచి ఇదే వెహికల్‌లో బట్టలను వైజాగ్‌కు తరలిస్తారు. వైజాగ్ నుండి బెంగళూరుకు అదే బట్టల చాటున గంజాయిని తరలిస్తూ ఉంటారని పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందని సమాచారం. అయితే ఈ ముఠావెనక ఎవరెవరు ఉన్నారు అనేది క్షేత్రస్థాయిలో ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి యూనివర్సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలి

మంత్రి లోకేష్‌కు ఎంపీ మాగుంట వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా కేంద్రంలోని ఆంధ్రకేసరీ యూనివర్సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కోరారు. ఉండవల్లిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కలిసి జిల్లా సమస్యలు మరియు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చర్చించారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయవలసినదిగా కోరారు.

నారా లోకేష్‌తో దామచర్ల సత్య భేటీ

విశాలాంధ్ర-టంగుటూరు : విద్య, ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మంగళవారం ఉండవల్లిలోని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేటెడ్ పదవులపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిన నేపథ్యంలో వీరి భేటీ ప్రత్యేకత సంతరించుకుంది. మంత్రి లోకేష్ ను కొండెపి నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి ఐటి అభివృద్ధి పై నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని దామచర్ల సత్య కోరారు. కొండెపి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో సామాగ్రి చోరీ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని పెద్ద నల్లకాల్వ పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్సారంలోని రాగి తీగను చోరీ జరిగిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే పెద్ద నల్లకాల్వ గ్రామ సమీపంలో ఉన్న కృష్ణ మందిరం సమీపంలో దుగ్గే పోగు సుగునమ్మ పొలంలో ఉన్న ట్రాన్సారంను గుర్తు తెలియని దుండగులు పగలగొట్టి అందులోని రాగి తీగాను మరియు ఇతర సామాగ్రిని దొంగిలించారు విషయం తెలుసుకున్న పొలం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాయి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఎస్సీ వర్గీకరణ తీర్పునకు వ్యతిరేకంగా ఈనెల 21న నిర్వహించే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మంచా సాయి అన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, మహిళా జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి అదేశాల మేరకు స్థానిక జేవస్ ఫోటోషాప్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మ తోటి పోలుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ, ఎస్టీ ఉప కులాలను వర్గీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ భారత్ బంద్‌లో మాల సామాజిక వర్గ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాల మహానాడు నియోజకవర్గపు ఉపాధ్యక్షులు దార్ల సూరిబాబు, దార్ల అశోక్ కుమార్, గోస పుల్లయ్య, నూలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పామూరు : కలకత్తాలో మహిళా జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం హత్య చేసిన దుర్మార్గులను కఠినముగా శిక్షించాలని స్థానిక వివేకా విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పట్టణంలోని ప్రధాన వీధులలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరు రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే మహిళా డాక్టర్ల ప్రాణాలకు రక్షణ లేకుండా పోవడం దుర్మార్గమన్నారు. జూనియర్ డాక్టర్ని అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులకు ఉరి శిక్ష వేయాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్, వివేక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి భాస్కరరావు, లక్ష్మీ కుమారి, వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మహా లక్ష్మయ్య, పులిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మీ జలేంద్రకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డు

విశాలాంధ్ర-బేస్తవారి పేట : మండలంలోని గలిజేరుగుళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ జలెందర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణ రెడ్డి అవార్డ్ ను మంగళవారం డాక్టర్ జలెంద్రకు అందజేశారు. ప్రజలకు ఆమె చేసిన వైద్య సేవలకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జలెంద్రని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ లక్ష్మీ జలెంద్ర మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది కృషి ఫలితంగా ప్రజలకు సేవ చేయగలిగినట్లు చెప్పారు. తన సేవను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి హబీబ్ ఖాన్, కొమరోలు వీరబ్రహ్మేంద్రస్వామి డిగ్రీ కాలేజ్ యజమాని కెపి గురవయ్య, ఎంపీహెచ్ ఇఓ ఏ రామాంజనేయులు, ఫార్మసిస్ట్ ఎల్ రాజ్యం, స్టాఫ్ నర్స్ ఎస్‌కె కాసింబి, ఎంఎల్ హెచ్ పి స్వాతిలత, పద్మజ, మరియమ్మ, హెచ్ ఏ మధుబాబు, కాశీ విశ్వనాథం హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో తిరివీధి రమణయ్య, నవ్య దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పద్మ దంపతులు పాల్గొని రమణయ్య, నవ్యా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు వితపు కుమారస్వామి వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల వేడుకగా నిర్వహించారు. గోగినేని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతులు, ఏలూరి విజయ చంద్రబాబు, సావిత్రి దంపతులు, పచ్చావా వెంగయ్య, డాక్టర్ తిరి వీధి చెన్న కృష్ణయ్య, డాక్టర్ రమాదేవి దంపతులు, తిరి వీధి గోపాల్ దంపతులు, గడ్డం రాజేంద్ర అండ్ బ్రదర్స్, తిరివీధి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా తోడేటి గోపి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం జిల్లా గొర్రెల సహకార సంఘం నూతన అధ్యక్షులుగా మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన తోడేటి గోపి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్ నుంచి ఉత్తర్వులు అందినట్లు గోపి తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మరియు జిల్లాలోని శాసనసభ్యులు, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా నియమితులైన గోపి 'విశాలాంధ్ర'తో మాట్లాడుతూ జిల్లా గొర్రెల సహకార సంఘం సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గోపి తెలిపారు. సీఎస్‌పురం మండలానికి చెందిన గోపికి జిల్లా సహకార సంఘం చైర్మన్‌గా నియమితులైన గోపికి మండలంలోని టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

విస్తారంగా కంది సాగు - ఆశాజనకంగా ధరలు

గత ఏడాది లాభాలతో మొగ్గు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరు తడి పంటలైన మిర్చి, పత్తికి ప్రత్యాయ్నామయంగా రైతులు కందిసాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఆగస్టు నెల వచ్చిన మండలంలో సరైన వర్షపాతం లేకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఊతం ఇస్తుండడంతో రైతులు కంది సాగుకు ముందుకు సాగుతున్నారు. ప్రతి సంవత్సరం రెండు పంటలు పండిస్తే రైతులకు అదనపు ఆదాయం వస్తుంది. అయితే ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవు. రబి సీజన్లో ఫైర్లు సాగు చేస్తే ఖరీఫ్ సీజన్ మొత్తం అంతర సేద్యం చేస్తూ ఉండాలి. కంది సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు ప్రభుత్వం 30శాతం రాయితీతో కంది విత్తనాలు రైతుల కు అందించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సాహం కూడా కంది సాగుకు ఊత మిస్తోంది. కందిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులుసాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. పంట కాలం నాలుగున్నర సంవత్సరం నుండి ఐదు సంవత్సరములు వరకు ఉన్నప్పటికీ ఖర్చు తక్కువగా ఉంటుంది. ఖర్చు ఇలా:- ఎకరానికి రెండు నుంచి మూడు కిలోల కంది విత్తనాలుఅవసరమవుతాయి. ఎకరం దుక్కి2500 రూ, గొర్రు నాలుగుసార్లు (700)2800 రూ, రెండు కేజీల కందులు200 రూ, విత్తనం వేసినందుకు700 రూ, కూలి200 రూ, బలం ముందు1500 రూ, పై మందు2000 రూ, పై మందు2000 రూ, మొత్తం కలిపి11500 అవుతోంది. ఎకరానికి మూడు లేదా నాలుగు క్వింటాళ్లు కందులు పండుతాయి. క్వింటా ధర 7000 వేల నుండి 9000 వరకు ధర వస్తుంది. దీని ప్రకారం పెట్టుబడి పోయిన ఎకరాకు 25 వేలకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

'ఈ-పంట' నమోదు తప్పనిసరి

దర్శి ఏడీఏ బాలాజీ నాయక్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి రైతు వేసిన పంటల వివరాలను ఈ క్రాఫ్ బుకింగ్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ అన్నారు. నాయుడుపాలెం రైతు సేవ కేంద్రం పరిధిలోగల జరుగుతున్న ఈ పంట నమోదు ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ పంట ఖరీఫ్‌లో నమోదు చేయాలని సూచించారు. వచ్చే నెల 15వ తేదీ లోపు ఖరీఫ్ పంటల నమోదుకు ఆఖరి తేదీ అని తెలియజేశారు. గ్రామాల్లో సాగు చేసినటువంటి కంది, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతుని గమనించుటకు, తగ్గించుటకు (ఫిరమాన్ ట్రాప్స్) లింగాకర్షక బుట్టలు పెట్టాలని, కావాల్సిన రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి.వీరాంజమ్మ, రైతులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, **CHINTALA VIJAYA BHASKARA RAO, (OLD NAME) S/O. CHINA NAGAIAH** residing at D.No:5-64, Nekunambadu Village, Chimakurthi Mandal, Prakasam District- 523263, Andhra Pradesh, India, have changed my surname to **CHINTHALA VIJAYA BHASKARA RAO,** (New name) S/O.**CHINA NAGAIAH** Hence forth I will be known as **CHINTHALA VIJAYA BHASKARA RAO,** Will be applicable for all purposes

గ్రామ పంచాయతీ కార్యాలయము, కుందుర్రు

సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా

టెండరు కం బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.4/2024 **తేదీ: 19-08-2024**

బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం, **కుందుర్రు** గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామ పంచాయతీ దసబంధనం చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొను హక్కునకు 2024-25, 2025-26 సంవత్సరములకు టెండరు కం **బహిరంగ వేలము తేదీ : 23-08-2024**న గ్రామ పంచాయతీ కార్యాలయము (సచివాలయం) వద్ద **ఉదయము 10.00 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల** వరకు టెండరు కం బహిరంగ వేలము జరుపబడును.

షరతులు

1) గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద అదే రోజు రూ. 1,000/- చెల్లించి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల లోపు టెండరు ఫారము పొందవలెను.
2) పూర్తి చేసిన టెండరు షెడ్యూలు ఫారము అదే రోజు మధ్యాహ్నం 01.00 గంట వరకు మాత్రమే స్వీకరించబడును.
3) సీల్డు కం షెడ్యూల్డు ఫారముతో ధరావత్తు రూ.1,67,500/- లు ఏదైనా జాతీయ బ్యాంకు నుండి పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ కుందుర్రు వారి పేరు మీద డి.డి. తీసి జతపరచవలెను.
4) బహిరంగ వేలములో పాల్గొను వారు ధరావత్తు క్రింద రూ.1,67,500/-లు ముందుగా చెల్లించి వేలములో పాల్గొన వలెను.
5) టెండరు కం బహిరంగవేలములో పాల్గొను వారు రూ. 2,00,000/- లకు సాల్వెంసీ సర్టిఫికేట్ ను సమర్పించవలెను.
6) గ్రామ పంచాయతీకి బకాయిలు ఉన్న వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు.
7) ప్రభుత్వ మద్దత్తు ధర రూ. 16,75,000/- లు రాని యడల టెండరు కం బహిరంగవేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయతీకి పూర్తి అధికారము కలదు.
8) టెండరులో కానీ లేదా బహిరంగవేలములో గాని ఏది హెచ్చు మొత్తము అయినచో దానిని మాత్రమే స్వీకరించబడును.
9) టెండరు షరతులు మిగతా వివరములు కార్యాలయము పని చేసే వేళలలో వచ్చి తెలుసుకొనవచ్చును.

బొమ్మినేని నారాయణ
సర్పంచ్,
గ్రామపంచాయతీ కుందుర్రు

ఎ.నరేష్ కుమార్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ కుందుర్రు

రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర-మార్కాపురం : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ మంగళవారం ఒక ప్రకటనలో ఘనమైన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతు దేశ రాజకీయాల్లో తనదైన శైలితో కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ లేనంతగా మెజార్టీ సాధింపజేసి ప్రధాని పదవిని పొందిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. తన జీవితం మొదట్లో పైలెట్గా ప్రారంభించిన తన తల్లి ఇందిరాగాంధీ అనూహ్య మరణంతో రాజకీయాల్లోకి వచ్చి అట్టడుగు వర్గాల కోసం వారి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని తెలిపారు. అంత గొప్ప నేత హత్య గావించబడటం చాలా బాధాకరమైన సంఘటనని తెలిపారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మరోసారి ఘనమైన నివాళులర్పిస్తున్నానని కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ తెలిపారు.

CHANGE OF NAME

I, **MALLELA SIVANAGESWARARAO** spouse of **MALLELA JHANSI RANI** Resident of D.No.2-98, Kasipadu village, Pedakurapadu Mandal, Palnadu District, Andhra Pradesh, India, I Have Changed my Son Name From **M.S. PRASANNA KUMAR** (Old Name) to **MALLELA SAMBA SIVA PRASANNA KUMAR** (New Name) Hence forth iam being called as **MALLELA SAMBA SIVA PRASANNA KUMAR** for all purposes.

SBFC

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 27 ఆగస్టు 2024 - ఉదయం 10.30 గంటలకు** కింది బ్రాంచ్ చిరునామాలో వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

ఒంగోలు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, ఎఆర్‌ఎన్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు, కమర్షియల్ బిల్డింగ్ నెం: **37-1-169**, రెండవ కర్నూలు రోడ్డు, సరోజ్ మయూరి థియేటర్ పక్కన, కేబి రెసిడెన్సీ ఎదుట, ఒంగోలు, ఏపీ-**523002**. Ap00291080

రాజమండ్రి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.**6-3-1**, **1**వ అంతస్తు, చల్లపల్లివారి వీధి, టి-నగర్, రాజమండ్రి అర్బన్, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-**533101** AP00503658

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ కలిగియున్నది.

పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి.అనిల్ కుమార్

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల నూతన ఎస్సైగా పి.అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల అనంతరం జరిగిన బదిలీలో భాగంగా ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకట సైదులు వీఆర్‌కి వెళ్ళగా వీఆర్ నుండి బదిలీపై పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఎస్సై పి.అనిల్ కుమార్‌కి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లా అండ్ ఆర్డర్ పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. ఎక్కడైనా అసాంఘిక ఘటనలు, జూదాల పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యడవల్లిలో చదువుతున్నటువంటి విద్యార్థులను చదువుపట్ల అభిరుచిని పెంపొందించుటకు గత సంవత్సరం వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులనుంచి అందించారు. తాను ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా ఉండి చదువుకొని హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరు గత 15 సంవత్సరాల నుండి ప్రోత్సాహక బహుమతులను ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. 6.వ తరగతి నుంచి 10.వ తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. గౌస్ భాషా, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దుగ్గాని శ్రీనివాసులు, దాత మొర్రి పిచ్చయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అత్యధిక మార్కులు వచ్చినటువంటి వారిని అభినందించారు.

షార్టు టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా పర్చూరు మండలం నాగులపాలెం గ్రామం యందు గల ఊరచెరువు నందు ఈక్రింద తెలిపిన పనులకు గాను 5వ తరగతి రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి గాను టెండరు షెడ్యూల్స్‌ను **తేది: 21-8-2024 నుండి ది,26-08-2024 సాయంత్రం 4-00 గంటల వరకు** మా కార్యాలయం నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు దరావత్తు డి.డి గాని నగదు చెల్లించి రసీదును గాని జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు **ది:27-08-2024 ఉదయం 12-00 గంటల వరకు** స్వీకరించబడి అదే రోజు **సాయంత్రం గం 4-00గంటలకు** సీల్డ్ టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరవబడును. పూర్తి వివరముల కొరకు కార్యాలయము పనిదినములలో సంప్రదించగలరు.

వ. నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	కాలువల అభివృద్ధి పనుల నిర్మాణము	2,50,000/-	2,500/-	500 /-	2 నెలలు
2.	డ్రైనేజీ అభివృద్ధి పనులు	2,50,000/-	2,500/-	500 /-	2 నెలలు

ఏకారణం చేతనైనను కారణం తెలపకుండా టెండర్లు తిరస్కరించు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

సం/- కార్యనిర్వహణాధికారి

కోతుల బెడదతో గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని పలు గ్రామాల్లో ప్రధానంగా పుల్లల చెరువు మండల కేంద్రంలో కోతుల బెడద భరించలేక పోతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కోతులు పంట చేలను నాశనం చేయడమే కాకుండా ఇళ్లలోకి చొరబడి ఏది దొరికితే అది ఎత్తుకెళ్తున్నాయని, అదిలించబోతే మీదపడి కరుస్తున్నాయని, చేతిలోనో, సంచిలోనో ఏదైనా తీసుకుని వీధుల్లో నడుస్తున్నవారిపైనా దాడి చేసి గాయపరుస్తున్నాయని ప్రజలు, చిన్నారులు ఆవేదన చెందుతున్నారు. కోతుల బెడద తీవ్రతపై ప్రధానంగా మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒంటరిగా ఇంట్లో ఉండాలన్నా భయంగా ఉంటోందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోతులు పట్టేవారిని పిలిపించి కోతులను పట్టించి, అటవీ ప్రాంతంలో వదలాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన డీఈఓ సుభద్ర

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారిణి డి.సుభద్ర సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబిఎస్‌సి విధానంలో బేస్ లైన్ టెస్ట్ ట్రైల్ రన్‌పై చర్చించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తొమ్మిదవతరగతి మార్గదర్శిని కెరియర్ ఎడ్యుకేషన్ గైడెన్స్ బ్రోచర్‌ని ఆవిష్కరించారు. ఈమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయినిరాలు నల్లూరి ఉమామహేశ్వరి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సామ సుబ్బారావు నోడల్ ఆఫీసర్ అశోక్ కుమార్ సీబీఎస్సీ ట్రైల్ రన్ ఉపాధ్యాయినిలు వజ్రాల మాధవిలత కేవిఎస్ఎస్ రజని ఎంవిఎన్ జ్యోతి ఉన్నారు.

ఉపాధి పనుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమా వేసపు హాలులో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు. ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 23 తేదీన ఒక రోజులో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి పనుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వంద రోజులు పనులు కల్పించడం, సుస్థిర ఆస్తుల కల్పన, పేదల జీవనోపాదుల సుస్థిర పనుల గురించి అవగాహన కల్పించాలన్నారు. యంత్రాలు, కాంట్రాక్టర్లతో పనులు చేసేందుకు నిషేధం ఉన్నందున అలాంటి వాటికి తావుఇవ్వకుండా పనులు చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించి 1515 రోజులలోపు నగదు చెల్లించాలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధి కారిని ఎం విజయలక్ష్మి, ఈవో పి ఆర్ డి శ్రీదేవి, ఏపీవో కే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ స్ఫూర్తి ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఒంగోలు : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందించిన స్ఫూర్తి సమాజానికి ఆదర్శనీయమైనదని ప్రజాకవి డాక్టర్ మొగిలి దేవ అన్నారు. జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడా బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో.. స్థానిక కొండయ్య బంకు దగ్గర మంగళవారం జరిగిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాకవి డాక్టర్ మొగిలి దేవ హాజరయ్యారు. డా.మొగిలి మాట్లాడుతూ .. "ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరిట జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర నిర్విఘ్నంగా గత 34 రోజులుగా పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆ రోజుల్లో డొక్కా సీతమ్మ గారు 24 గంటలు బాటసారులకు, పేదలకు లేదనకుండా అన్నం పెట్టి ఆకలి తీర్చిన మహోన్నతురాలని కొనియాడారు. గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దార్శనికుడు,పేదల పెన్నిధి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో.. ఈ నిత్య అన్నదానం నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దాతలు ఈ మంచి కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు". ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు చంగలశెట్టి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. "అన్ని దానంలలో కెల్లా అన్నదానం మిన్నని ఇంతటి మహత్కార్యం చేపట్టిన జడా బాల నాగేంద్ర అభినందనీయులన్నారు".

అన్నదాన నిర్వాహకులు జడా బాల నాగేంద్ర మాట్లాడుతూ.. "తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేదలకు ప్రతి నిత్యం 300 మందికి పైగా పెళ్లి భోజనం లాంటి రుచికరమైన అన్నదానం చేస్తున్నామని, పేదల ఆకలి తీర్చి వారి కళ్ళల్లో కలిగే ఆనందపు వెలుగులు చూసినపుడు తనకు ఎనలేని సంతృప్తినిచ్చిందన్నారు.తన శక్తి మేరకు నిరాఘాటంగా నాణ్యమైన అన్నదానం చేస్తానని, దాతలు సహకరిస్తే మరింత విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ముఖ్య అతిదుల చేతులు మీదుగా అన్నదానం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కోట సుధాకర్ బాబు, పువ్వాడ శ్యామ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ'పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వెలిగొండ ప్రాజెక్టును గురించి మాట్లాడే అర్హత మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేదని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్బాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయకుండా, పూర్తయినట్లు ఎన్నికల ముందు తూతూమంత్రంగా నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించాడన్నారు. తద్వారా పశ్చిమ ప్రకాశం ప్రజలను మోసం చేశాడన్నారు. ట్విట్టర్లో వెలిగొండ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వమని నీతులు చెప్పే అర్హత లేదని అన్నారు. 2019ఎన్నికల ముందు ఆర్ఆర్ ప్యాకేజీ ఒక కుటుంబానికి 18 లక్షలు ఇస్తానని చెప్పి అధికారంలోకి ఐదేళ్లు భూ నిర్వాసితులను జగన్‌రెడ్డి నిలువునా మోసం చేశాడన్నారు. వెలిగొండ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జలవనరుల శాఖ గెజిట్లో చేర్చమని చెప్పిన నీవు నిర్లక్ష్యం చేస్తే, ప్రతి పక్షంలో ఉన్న మేము అప్పటిలో డిల్లీ వెళ్లి గెజిట్లో చేర్పించామని అన్నారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోలేని జగన్మోహన్‌రెడ్డికి వెలిగొండప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదని ధ్వజమెత్తారు. మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టీడీపీ ద్వితీయ శ్రేణినాయకులు శసగా నారాయణరెడ్డి, చిట్యాల వెంగళరెడ్డి, కంచర్ల సత్య నారాయణగౌడ్, మంత్రునాయక్, మస్తాన్ వలి, నాగరాజు చల మయ్య, పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ స్ఫూర్తి ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఒంగోలు : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందించిన స్ఫూర్తి సమాజానికి ఆదర్శనీయమైనదని ప్రజాకవి డాక్టర్ మొగిలి దేవ అన్నారు. జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడా బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కొండయ్య బంకు దగ్గర మంగళవారం జరిగిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాకవి డాక్టర్ మొగిలి దేవ హాజరయ్యారు. డాక్టర్ మొగిలి మాట్లాడుతూ ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరిట జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర నిర్విఘ్నంగా గత 34 రోజులుగా పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆ రోజుల్లో డొక్కా సీతమ్మ 24 గంటలు బాటసారులకు, పేదలకు లేదనకుండా అన్నం పెట్టి ఆకలి తీర్చిన మహోన్నతురాలని కొనియాడారు. గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దార్శనికుడు,పేదల పెన్నిధి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ నిత్య అన్నదానం నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దాతలు ఈ మంచి కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు చంగలశెట్టి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానంలలో కెల్లా అన్నదానం మిన్నని ఇంతటి మహత్కార్యం చేపట్టిన జడా బాల నాగేంద్ర అభినందనీయులన్నారు. అన్నదాన నిర్వాహకులు జడా బాల నాగేంద్ర మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేదలకు ప్రతి నిత్యం 300 మందికి పైగా పెళ్లి భోజనం లాంటి రుచికరమైన అన్నదానం చేస్తున్నామని, పేదల ఆకలి తీర్చి వారి కళ్ళల్లో కలిగే ఆనందపు వెలుగులు చూసినప్పుడు తనకు ఎనలేని సంతృప్తినిచ్చిందన్నారు. తన శక్తి మేరకు నిరాఘాటంగా నాణ్యమైన అన్నదానం చేస్తానని, దాతలు సహకరిస్తే మరింత విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ముఖ్య అతిదుల చేతులు మీదుగా అన్నదానం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కోట సుధాకర్ బాబు, పువ్వాడ శ్యామ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని చింతకుంట్ల గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ యోగానంద ప్రసాద్ మాట్లాడుతూ ఎదకురాని గేదెలను చూలు కట్టే విధంగా, దూడల సంరక్షణ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఏడాదికి ఒక దూడ ఎలా పొందాలి అనే విషయాలను రైతులకు తెలిపారు. అనంతరం గాలికుంటు టీకాల కార్యక్రమం కూడా నిర్వహించారు. పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, మార్కాపూర్ సహాయ సంచాలకులు డాక్టర్ బాలు నాయక్, కొండేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జి లీనా గ్రేస్, గజ్జలకొండ పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ కుమార్, తర్లపాడు పశువైద్యాధికారి డాక్టర్ నందన, కలుజువ్వల పాడు పశు వైద్యాధికారి డాక్టర్ సౌజన్య, 50 మంది పశు పోషకులు ఈ కార్యక్రమంలో లబ్ది పొందారు.

23న మంత్రి చేతుల మీదుగా ఏసీ బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఆర్టీసీ డిపోలో ఈనెల 23వ తేదీ శుక్రవారం రెండు ఇంద్ర ఏసీ బస్సులను రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారం భిస్తారని రేపల్లె డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. మంగళ వారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ రేపల్లె డిపోలో గతంలో కంటే ఎక్కువగా ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ ఆర్టీసీ సర్వీసులను గుంటూరు, విజయవాడ కరకట్ట, ఎక్స్ప్రెస్ సర్వీసులుగా నడుపు తున్నట్లు ప్రయాణికుల నుండి మంచి ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. డిపోలో మౌలిక వసతులు, కార్మికుల సమస్యలు, సాధ్యమైనంత త్వరలో అన్ని కార్మిక సంఘాల నాయకులతో సమావేశపరిచి చర్చించి అనుకూలంగా ఆమోదయోగ్యంగా శాంతియుత వాతావరణంలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 23న రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించే ఇంద్ర ఏసీ బస్సుల ప్రారంభ కార్యక్రమంలో డిపోలోని అన్ని కార్మిక సంఘ నాయకులు, గ్యారేజీ డిపో సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. త్వరలో రేపల్లె డిపోకు మరిన్ని కొత్త బస్సులు రానున్నట్లు ఆయన తెలిపారు.

అన్నార్థులకు ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లతో పాటు రేపల్లె పట్టణంలోని అంబేద్కర్ పార్కులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుండి ఉదయం, సాయంత్రం, వేళల్లో భోజన ప్రియు లతో అన్న క్యాంటీన్ కళకళలాడుతూ కేవలం ఐదు రూపాయ లకు టిఫిన్, ఐదు రూపాయలకు భోజనం,రెండు పూటలా అందజేస్తూ ఉండ డంతో అన్నా క్యాంటీన్‌లలో భోజనం చేయడానికి వచ్చే కార్మి కులు, కర్షకులు, వచ్చేపోయే ప్రయాణికులు, ప్రైవేటు ఉద్యో గులు, బెగ్గర్స్‌తో సహా అన్న క్యాంటీన్లో వరుస కడుతున్నారు. భోజనం చేసినవారు నాణ్యత గల భోజనం అందిస్తున్నారంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా మూత పడిన అన్న క్యాంటీన్ తిరిగి 16వ తేదీన ప్రారంభం కావడంతో పేద, మధ్య తరగతి, ప్రజలు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మి కులు, ఇతర చిన్న సన్నకారు వృత్తి పనివారు,అన్న క్యాంటీన్‌కు వచ్చి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా అన్నము, కూరలు, ఇతర మెనూ ఉదయం, సాయంత్రం వేళల్లో సక్రమంగా సకాలంలో అందించాలని భోజన ప్రియులు నిర్వాహకులను కోరుతున్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద వెలగని లైట్లు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణ నడిబొడ్డులోని తాలూకా ఆఫీస్ ఎదుట ప్రధాన రహదారిపై ఉన్న భారతరత్న, రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహంపైన రేపల్లె పురపాలక శాఖ అధికారులు విద్యుత్తు స్తంభంపై నాలుగు ఎల్ఈడి బల్బులతో నిర్మాణం చేపట్టారు. అయితే కేవలం ఒక్క బలుపు మాత్రమే వెలుగుతోంది. మిగిలిన మూడు బల్బులు వెలగకపోవటంతో ఈ ప్రాంతమంతా చీకటిమయంగా ఉంది. ఇక్కడే అన్ని ప్రభుత్వలయాలతో పాటు న్యాయ స్థానాలు,పోలీస్ స్టేషన్లో, ఉన్నాయి.ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్‌కు, అధికారు లకు, పాలకులకు విన్నవించినప్పటికీ స్పందించక పోవడం శోచనీయం. అంబేద్కర్ విగ్రహంపైన అన్ని విద్యుత్ బల్బులు వెలిగే విధంగా మున్సిపల్ అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఈ -పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-చెరుకుపల్లి : మండల పరిధిలోని రైతులందరూ ఖరీఫ్ సీజన్లో తాము వేస్తున్న పంటకు సంబంధించి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర అన్నారు. మంగళవారం ఆయన కావూరు గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము వేస్తున్న అన్ని రకాల పంటలను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంటలో నమోదు చేయించుకోవాలన్నారు. రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకునేందుకు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పంట రకం విత్తిన తేదీ వివరాలు మొబైల్ నెంబరు కౌలు రైతు అయినచో కౌలు గుర్తింపు కార్డు పత్రాలతో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణా ధికారులు దాసరి మాధవి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

గంటా కోటేశ్వరమ్మకు ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు తల్లి గంటా కోటేశ్వరమ్మ పెద్దకర్మ పలువురు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, సీపీఐ సీనియర్ నాయకులు జె.భాగ్య శ్రీధర్ లు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారితో పాటు మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్ ఉన్నారు.

పథకం ప్రకారమే కోనాపై తప్పుడు వార్తలు

విశాలాంధ్ర - బాపట్ల : ఓ పథకం ప్రకారమే కొన్ని పత్రికలు బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిపై అవాస్తవాలు ప్రచురిస్తున్నారని వైఎస్ఆర్సిపి నేతలు అభిప్రాయపడ్డారు.బాపట్ల వైసీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ నానాయకులు మాట్లాడుతూ ఒక మహిళ గ్రీవెన్స్‌లో ఇచ్చిన కంప్లైంట్‌లో నిరాధార ఆరోపణలను కనీసం వివరణ కూడా తీసుకోకుండా ప్రచురించడం సరైన విధానం కాదని వైసీపీ నాయ కులు ప్రశ్నించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒకరి మీద ఒకరు చేసుకున్న కంప్లైంట్‌లో, రాజ్యాంగ బద్ధమైన పదవిని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, బాపట్ల అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లిన నాయకుడిపై ఒక పథకం ప్రకారంగా బురదచల్లె కార్యక్రమం చేస్తున్నారని, ఇటువంటి బాధ్యత లేని రాతలకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారన్నారు.మెడికల్ కళాశాల పనులు అటకెక్కాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు పని చేయడం లేదు, ఇస్తామన్న హామీలు ఊసే లేదన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయినా కాకుండానే ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్నది కాబట్టే, అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు,కూటమి ప్రభుత్వ వైఫల్యాలు కప్పి పుచ్చేందుకే ఇలాంటి నిరాధారమైన వార్తలు ప్రచురిస్తున్నారని వైసీపీ నాయకులు అన్నారు. కార్యకర్తలమైన మమ్మల్నే క్రమశిక్షణలో ఉంచే రఘుపతిపై ఇలాంటి సంబంధం లేని వ్యక్తుల ఆరోపణల ఆధారంగా వారిపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే సహించమని,ప్రజలు కూడా సహించరని అసలు ఆరోపిత వ్యక్తులు వైసీపీకి చెందిన వారే కారని,ఆవిషయం ప్రచురించిన విలేకరులకు తెలిసి కూడా ఇటువంటి వార్తలు రాయడం తీవ్రమైన విషయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వడ్డేముక్కల డేవిడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా,యెహోషువ, బీసీ నాయకులు సాయిల మురళి,తన్నీరు అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

అభినందన లేఖలు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : టీడీపీ యాప్ ద్వారా కంటెం ట్‌ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచిన వారికి మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం నుండి అభి నందన లేఖను పంపగా వాటిని తెలుగుదేశం నాయకులు తెలుగు యువత ముద్దుబిడ్డలు గోగినేని శ్రీనివాసరావు, జడల రాజుతో పాటు మరికొంత మందికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అంద జేశారు. టీడీపీ నాయకులు జీవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర-పర్చూరు : నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవ రాయలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఇరువురు పలు విషయాలపై చర్చించారు. వీరి వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

102 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద జిల్లాలో రేపల్లెలో గల శారద ఐటిఐ కళాశాల ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రిన్సిపల్ నారా యణ తెలిపారు. ఈ శారద ఐటిఐ కళాశాలలో 3 కోర్సులుకు గాను 105 మంది విద్యార్థులకు ఉచితంగా 3 నెలల పాటు ట్రైనింగ్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా పరీక్షలు నిర్వహించి పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేశారు. 105 మంది విద్యార్థులలో 102 మంది అభ్య ర్థులు 98 శాతం సాధించారన్నారు. వీరికి సర్టిఫికెట్లు ప్రధానోత్సవం మంగళవారం శారద ఐటిఐ కళాశాలలో కార్యక్రమం జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కన్వీనర్ సుధాకర్ బాబు, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పరిశా వెంకటేశ్వరావు, రిటైర్డ్ ఎస్పై చెన్ను నాగమల్లేశ్వరరావు,కళాశాల ప్రిన్సిపల్ బడుగు జోష్ణ, కళాశాల అధ్యాపకులు మేరుగ నాగేశ్వరావు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రంథపాలకునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - అద్దంకి : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు అందు కున్న అద్దంకి గ్రంథాలయ సంస్థ గ్రంధ పాలకుడు చుండూరి సుగుణ రావును మంగళవారం స్థానిక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, విశ్రాంత సబ్ కలెక్టర్ పేరయ్య తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

కలకత్తా దుర్ఘటన నేపథ్యంలో

'నన్ను బతకనివ్వరా' గీతం రికార్డింగ్

త్వరలో పాట విడుదల : ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు

విశాలాంధ్ర - ఒంగోలు : పశ్చిమ బెంగాల్ కలకత్తా నగరంలో యువ డాక్టర్ మౌనితపై జరిగిన అత్యాచారం హత్యపై యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఒంగోలులో కూడా నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్, వైద్య విద్యార్థులు, మెడికల్ సిబ్బంది పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా దుండగుల చేతిలో హత్య కావించబడ్డ మౌనిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ జరుగుతున్న దారుణ ఘటనల నేపథ్యంలో ప్రముఖ కవయిత్రి, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి రాసిన నన్ను బతకనివ్వరా అనే గీతాన్ని ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు గానం చేయగా, విజయవాడ సంగీత దర్శకులు వెస్లీ రికార్డింగ్ స్టూడియోలో రికార్డు చేయడం జరిగింది. రెండు మూడు రోజుల్లో ఈ పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రజా గాయకుడు నోకితోటి శరత్ బాబు తెలిపారు. ఈ ఘటనకు సంఘీభావంగా ఆందోళన చెంది ఈ గీతాన్ని రాసినట్లు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభు త్వాలు కట్టడ చేయాలని కోరుతూ ఈ గీతం వ్రాయటం జరిగిందని సింహాద్రి జ్యోతిర్మయి తెలిపారు. త్వరలో వైద్య విద్యార్థుల, వైద్యుల, ప్రజా సంఘాల సమక్షంలో దృశ్య గీతాన్ని చిత్రీకరించిన ఈ గీతం ప్రదర్శింపబడుతుందని వారు తెలిపారు.

బాలామృతం సరఫరాకు వాహనదారులు కావలెను

విశాలాంధ్ర -నిజాంపట్నం : అంగన్వాడి కేంద్రాలకు బాలామృతంను సరఫరా చేయుటకు ఆసక్తిగల సొంత వాహనదారుల నుండి కొటేషన్స్ కోరుతున్నట్లు పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ అనసూయ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పల్లపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు గోడౌన్ నుండి నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో ఉన్న 141 అంగన్వాడి కేంద్రాలకు బాలామృతం బస్తాకు (08 ప్యాకెట్స్) చొప్పున 2024-25 ఒక ఆర్థిక సంవత్సరం కాలనికి సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు.ఆసక్తి గల వాహన దారులు ఈ నెల 21 నుండి 26 వ తేదీ వరకు పల్లపట్ల ఐసీడీఎస్ కార్యాలయా పనివేళలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.

పిడుగుపాటుకు మహిళ మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పిడుగుపాటుకు మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొన్నపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులకు కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన వారే తిరుపతమ్మ (35) రోడ్డు ప్రమా దంలో కొద్ది కాలం క్రితం భర్త మరణించడంతో కుటుంబ భారాన్ని మోస్తూ తన ఇద్దరు పిల్లలను కూలినాలి చేసుకొని జీవనాన్ని కొనసాగిస్తుంది. రోజు మాదిరిగానే మంగళవారం కూడా సహచర కూలీలతో కలిసి నాటు వేసేందుకు పొలానికి వెళ్ళగా మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వచ్చిన కొద్దిపాటి వర్షం దీంతోపాటు ఉరుములు మెరుపులతో నాటు వేసే కూలీల సమీపంలో పిడుగు పడటంతో జరిగిన హఠాత్పరిణామానికి తిరుపతమ్మ అక్కడే కుప్పకూలిపోయింది. సహచరులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తల్లి,తండ్రి మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలిపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

బాపట్ల జిల్లా, పిట్టలవానిపాలెం మండలం, మండేవారిపాలెం గ్రామం, డోరు నెం. 1-111/2రు కాపురస్తులు **మండే యాకోబు గారి కుమారుడు మండే సమూయేలు (సెల్: 9394776624)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**Y7871355** ఒరిజినల్‌ను **ది.13-08-2024**న మండేవారిపాలెం నుండి టూవీలర్‌పై పిట్టలవానిపాలెంకు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఇనాం భూములు, ఎస్టేట్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములు, ఎస్టేట్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో మంగళ వారం జిల్లాలో ఈనాం భూముల సమస్యలపై ఆర్.డి.వో, తహసీల్దార్లతో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నాలుగు ఈనాం ఎస్టేట్ గ్రామాలు, మూడు ఈనాం గ్రామాలు అపరిష్కృతంగా వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు.నాలుగు ఈనాం ఎస్టేట్ గ్రామాలు రైతు వారి గ్రామాలుగా మార్చడానికి పెండింగ్‌లో ఉన్నాయన్నారు.అవి మార్టూరు మండలంలో లక్కవరం, జంగమహేశ్వరపురం, పర్చూరు మండలంలో ఎడుబాడు, సంతమాగులూరు మండలంలో గోపాపురం గ్రామాలు అని తెలిపారు. జిల్లాలో మూడు ఈనాం గ్రామాలు రైతు వారి గ్రామా లుగా మార్చడానికి పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. అవి పర్చూరు మండలం చెన్నుబోట్ల అగ్రహారం, సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు, బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ రైతులు ఈనాం భూ సమస్యల వల్ల ఇబ్బంది పడకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఆ భూముల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని జేసీ అధికారు లను ఆదేశించారు. ఈనాం భూములకు సంబంధించిన దస్త్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

వైద్య విద్యార్థిని హత్యచారంపై నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : కలకత్తా నగరంలో వైద్య విద్యార్థిని మౌనిత డెత్నాథ్ మీద జరిగిన అకృత్యానికి నిరసనగా జార్జ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. దేశంలో స్త్రీల పట్ల అకృత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షాస్మృతులు ఉండాలని, అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై రాజా, హెచ్ఓడి ఆఫ్ కెమిస్ట్రీ వై సునీత, సిఓఈ డాక్టర్ అశోక్, అసోసియేట్ ప్రొఫెసర్ ముజీబ్ సురేష్ మరియు ఇతర స్టాఫ్ 300 విద్యార్థులు పాల్గొన్నారు.

2వ రోజుకు మాలలు రిలే నిరాహార దీక్షలు

- సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన మాల సంఘాలు
- రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ తీర్పు
- వర్గీకరణ వల్ల మిగతా ఎస్సీ కులాలకు తీవ్ర అన్యాయం
- రాజ్యాంగం కల్పించిన హక్కులను సమన్యాయపరచాలి
- ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలకు చేపట్టిన మాలలకి అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాల జాతిలో ఉన్న విద్యార్థులకు, ఉన్నత చదువులకు వెళ్ళు వారికి, ఉద్యోగం ప్రయత్నాలలో ఉన్న నిరుద్యోగులకు, రిజర్వేషన్ల పరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగపరంగా ఆమోదం తెలపాలని వర్గీకరణ చేసి మిగతా ఎస్సీ కులాలని తక్కువ చేయడం వలన అన్యాయం జరుగుతుంద న్నారు. వర్గీకరణ వలన మిగతా ఎస్సీ కులాలలో ఉన్న వారు రానున్న రోజుల్లో చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ న్యాయ ఉద్యమ పోరాటం చేస్తున్నామన్నారు. గతంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేసిన సమయంలో సుప్రీంకోర్టులో దాఖలు చేయగా దానిని నిలిపి వేసిన సంగతిని గుర్తు చేశారు.కొంతమంది స్వార్థ నాయకుల రాజకీయ లబ్ధి కోసం మాల మాదిగలలో అన్నదమ్ములుగా ఉన్న మమ్ములను అందరిని విడదీసి వర్గీకరణ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు విషయమై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భేలా త్రివేది చెప్పినట్లు తీర్పు మాల అనుబంధ కులాల హక్కులను దేశంలోని దళిత హక్కులను కాలా రాసేలా ఉందన్నారు. వర్గీకరణ ముసుగులో క్రిమిలేయర్‌ను ప్రవేశపెట్టి ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ పూర్తిగా ఎత్తివేసే కుట్రను మన పోరాటం ద్వారా అడ్డుకుందామని మన బిడ్డల భవిష్యత్తును ఉద్యమాల ద్వారా మన హక్కును మనం సాధించుకోవాలన్నారు. కాగిత కోటేశ్వరరావు, గుదే రాజారావు, అమ్మేశ్వరరావు, శ్రీకర్ తదితరులున్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పక వేయించాలని కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియ తెలిపారు.మంగళవారం మండలంలో కూచినపూడి పశువైద్యశాలలో 4 నుంచి 8 నెలల వయసు ఉన్న పెయ్య దూడలకు బ్రూసిల్లా టీకాలు వేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందుగా ఈ టీకాను వేయించి జాగ్రత్త వహించాలని చెప్పారు.ఈ వ్యాధి సోకిన పాడి గేదెలలో పాలు గణనీయంగా తగ్గుతుంద న్నారు. ఈ వ్యాధి గేదెలు, ఆవులకు సోకితే ఈసుకు పోతాయన్నారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువు పాలను దూడలు తాగితే చనిపోతాయ న్నారు.ఈ టీకాను ఒక్కసారి ఆడదూడలకు వేస్తే తన జీవిత కాలం వరకు ఈసుకుని పోకుండా ఉంటా యన్నారు. నిజాంపట్నం మండలంలో ఈ టీకాలు వేసే కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి సెప్టెంబరు 20వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూచినపూడి ఎంపీటీసీ జీ.రత్నకుమారి రామారావు హాజరవగా పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశం

– ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-పెద్దారవీడు : గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు గళం విప్పి సమస్యలను పరిష్కరించేందుకు మండల సర్వసభ్య సమావేశం మంచి వేదికగా ఉంటుందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం హాలు నందు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యలు మండల స్థాయి అధికారుల ఎదుట విన్నవించు కుంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తార న్నారు. ప్రజా ప్రతినిధులకు చట్టసభలపై అవగా హన కలిగి ఉండాలన్నారు. అధికారులకు సర్పంచు లకు ఇవ్వాల్సిన అధికారం ఇవ్వాలని, పార్టీ నాయ కుల ఒత్తిళ్లకు అధికారులు తలవంచకుండా న్యాయ పరంగా పనులు చేయాలన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వంలో పార్టీకతీతంగా ప్రజలకు పనులు చేయాలని అధికారులకు స్వేచ్ఛ ఇచ్చారని ఇప్పుడు ఉన్న పార్టీ నాయకులు స్వేచ్ఛ ఇవ్వకుండా ఒకే పార్టీకి పనులు చేయాలని అధికారులపై వత్తిడి తీసుకువస్తున్నారని తెలిపారు." రేషన్ షాపులు, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, తాగునీటి ట్యాంకర్లు తొలగించడం చాలా విడ్డూరంగా ఉందని, మేము అధికారంలో ఉన్న సమయంలో ఇలాంటి వాటికి పాల్పడలేదని గుర్తు చేశారు. ఉపాధి పథకం ద్వారా ఒకసారి రూ 5 కోట్లు, రెండో సారి రూ. 3 కోట్లు గ్రామాల అభివృద్ధికి, ఉద్యాన పంటలకు నిధుల ప్రణాళిక నివేదికను ఎవరు తయారు చేయమ న్నారు. ఎలా తయారు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సర్పంచులకు తెలియ కుండానే నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి ఎవరు పంపించమ న్నారని ఎంపీడీఓను ప్రశ్నిం చారు. గొబ్బూరు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పత్రికల్లో వచ్చిన అధికారులు స్పందించకపోవడం చాలా విడ్డూరంగా ఉంద న్నారు. సమావేశానికి హాజరుకాని అధికారు లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని, కలెక్టర్కు కూడా హాజరుకాని అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. సమావేశంలో జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, వైస్ ఎంపీపీ పోటు కుమారి, గుండారెడ్డి యోగమ్మ, మండల కో ఆప్షన్ మెంబరు షేక్ నూర్అహ్మద్, డాక్టర్లు బాలునాయక్, రవి, ఏఓ బుజ్జిబాయి, ఏఈ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గంజాయి, సిగిరెట్, మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదివే లక్ష్యంగా ఎంచుకొని చదువులో రాణించాలని రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రేపల్లె ఓల్డ్ టౌన్లోని మున్సిపల్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సుపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి హెచ్ఎం పుల్లారావు అధ్యక్షత వహించారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు వాహ నాలపై త్రిబుల్ రైడింగ్ చేయ రాదని అది చట్టరీత్యా నేరమ న్నారు. ఆడపిల్లలను వేధించడం, ఈవ్టీ జింగ్ చేయడం, నేరమని దీనివలన ఫోక్సో చట్టం అమలు అవుతుందన్నారు. ఒకసారి పోలీస్స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదైతే జీవితాంతం చదువుకు, ఉద్యోగా లకు దూరం కావలసివస్తుందని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్ద న్నారు. పారా లీగల్ వాలంటీర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టు మండల న్యాయస్థాన పరిధి అమలు చేస్తున్న చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. సయ్యద్ తాహిర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు చట్టాలు గురించి తెలుసుకోవాలి తప్ప సమస్యలు కొని తెచ్చుకోవద్దన్నారు. పారా లీగల్ వాలంటీర్ చిన్న యానాదిరావు, కోర్టు అధికారి ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా అధికారులు పనిచేయాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా వ్యూహాత్మకంగా చిత్తశుద్ధితో అధికారులంతా పనిచేసే జిల్లాను అగ్రగామిలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు తెలిపారు. కలెక్టరేట్లోనే నూతన వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారులు డిఆర్డిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పంచాయతీల్లో గ్రామ సభలను ప్రణాళిక బద్ధంగా సమర్ధ వంతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిర్వహించకపోవడం వల్లనే త్రుటిలో వెనుకబడి పోతున్నామన్నారు. వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించుకొంటే సుస్థిరాభివృద్ధి సాధించగలమని ఆయన సూచించారు. ఈనెల 23వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగే గ్రామ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్షించి చేపట్టాల్సిన కొత్త పనులను గుర్తించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వారం రోజులు పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో చెత్త నిల్వ కేంద్రాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి వాడుకలులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో పంచాయతీలకు అదనపు ఆదాయం రావడంతో పాటు గ్రామాలు కూడా పరిశు భ్రంగా ఉంటాయన్నారు. ఫ్రీ వన్ యాప్ ద్వారా జిల్లాలోని జనావాసాల మధ్య ఉన్న మురుగు కాలువలు, తాగునీటి ట్యాంకులు శు భ్రపరిచి, చెత్త కుప్పలు పూర్తిస్థాయిలో తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఓడిఎఫ్ సర్వే రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని పంచాయతీల్లో దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ వంటి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలో తీర్మానించుకోవడానికి గ్రామసభ ప్రధాన వేదిక చేయాలన్నారు. ఆయా గ్రామాలకు ఏ పనులు అవసరమో క్షేత్రస్థాయిలో మాట్లాడుకుని తీర్మానించు కోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామసభలను అర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలను గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉపాధి హామీ పనులు కూలీలు రైతులకు ఉపయోగపడేలా ఉత్పాదకత పెంపొందించేలా ఉండాలని నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ప్రకారం పనులు నిబద్ధతతో ప్రణాళిక బద్ధంగా పూర్తి గా జరిగేలా చూడాల్సిన కర్తవ్యం అధికారులదే అన్నారు. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహి ంచి బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని తెలిపారు. డిపిఒ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా శ్రీకాంత్ నియామకం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు ఎస్సైగా శ్రీకాంత్ను నియమిస్తూ ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ఇక్కడకు వచ్చిన బ్రహ్మనాయుడు ప్రస్తుతం వీఆర్కు వెళ్లారు. కురిచేడులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ను ఇక్కడ నియమిస్తూ ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.

తహసీల్దార్ను మర్యాదపూర్వకంగా కలసిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పామూరు : తహసిల్దార్ రమణారావును టీడీపీ నాయకులు మర్యాదపూర్వకముగా కలసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో టిడిపి నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, పెద్దిశెట్టి శ్రీనివాసరావు, నాగిశెట్టి రత్తయ్య , గుంటుపల్లి నాగార్జున, మాదినేని రామకృష్ణ, పత్తు మస్తాన్, బత్తుల సత్యనారాయణ, అల్లూరి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్కు సహకరించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న భారత్ బంద్కు సహకరించాలని దళిత సంఘాల జేఏసీ నాయకులు ప్రముఖ అంబేద్కరిస్ట్ మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు కోరారు. బాపట్ల టౌన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాలలు రెండవ రోజూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దళిత నాయకులు గుదే రాజారావు మాట్లాడుతూ వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు అంటూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ నేడు భారత్ బంద్కి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గ పరిధిలో ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమైనదిగా పరిగణించి దానికి నిరసనగా బంద్ జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో నుంచి మాల సోదరులు, యువత, ఉద్యోగులు, దళిత నాయకులు, అందరూ శాంతియుత బంద్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని దళిత నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, దగ్గుమల్లి శ్రీకర్, సలగల చంటి, దగ్గుమల్లి శ్యామ్, బుర్రా నాగమల్లేశ్వరావు, కటికల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన



విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : హెచ్ ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఐటి మేదరమెట్ల ఆధ్వర్యంలో నిడమా నూరు హైస్కూల్ లో మంగళ వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ పై అపోహలు అనుమానాలు పలు అంశాలపై వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అబ్దుల్ కరీం మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పట్టి పీడిస్తున్న హెచ్ ఐ వి ఎయిడ్స్ మహమ్మారిని పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు గ్రామస్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచవలసిన అవసరము ఎంతైన ఉందన్నారు వైద్యసేవలకంటే వ్యాధి ప్రజలకు సంక్రమించకుండా నిర్మూలన నియంత్రణ లక్ష్యంతో సంస్థలు అని పనిచేయాలన్నారు ఈకార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి వినయ్, బివి సాగర్, బార్గవ్, ఏఎన్ఎం రాధ, కృష్ణవేణి, దుర్గ, ఎన్ నాగలక్ష్మి, దివ్య మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రి అనితను కలిసిన పల్లం సరోజిని

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర హోంమంత్రి అనితను టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఏపీ సచివాలయ భవనంలో మంత్రిని సరోజిని కలిసి పలు విషయాలపై చర్చించారు.

23న ఉపాధి హామీ గ్రామసభలు

ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : ఈ నెల 23న మహాత్మా గాంధీ ఉపాధి హామీ గ్రామసభలు మండల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ పథకం కింద చేపట్టవలసిన పనులపై పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు ఆయా శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన సుస్థిర ఆస్తుల సృష్టి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2024 -25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలు పనులు ఆమోదం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని సూచన మేరకు ఈనెల 23వ తేదీన మండలంలోని 18 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం నియమ నిబంధనల గురించి వివరించడం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఆమోదించిన పనులకు సంబంధించి పురో గతిని చర్చించడం రాబోయే నాలుగు నెలలలో చేపట్టబోయే కార్యక్రమాలను పనులకు సంబంధించి ఆమోదం తీసుకోవడం సోషల్ ఆడిట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చ జరుగుతుందని సిమెంట్ రోడ్ల నిర్మాణం కల్వర్టుల నిర్మాణం పశువుల షెడ్ల నిర్మాణం హార్టికల్చర్ మరియు ఇతర పనులకు సంబంధించి ఆమోదం తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఈఓఆర్డి నాగమల్లేశ్వరి పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: 2018లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు బ్రహ్మ య్యను అరెస్ట్ చేసినట్లు మంగళ గిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు. బ్రహ్మయ్య కడపకు చెందిన వ్యక్తి 2018వ సంవత్సరంలో మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉన్నాడు. అప్పటినుంచి ముద్దాయి ఇంతవ రకూ కోర్టుకు వాయిదాల నిమిత్తం హాజరుకాకపోవడంతో కోర్టు వారు ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో మంగళవారం కడప వెళ్ళి సదరు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు బ్రహ్మయ్యకు 15 రోజుల రిమాండ్ ఇవ్వడం జరిగిందని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ వెల్లడించారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని: నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన టీవీ నారాయణస్వామిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి యల మందరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి సీఐకి బొకే, శాలువాతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలను కాపాడాలని, డ్రగ్స్ తీసుకుంటున్న యువతను చెడు అలవాట్ల నుంచి కాపాడా లని, ప్రభుత్వ పాఠశాలల వద్ద ట్రిబుల్ రైడింగ్, అమ్మాయిలను ర్యాగింగ్ చేస్తున్న వారిని అదుపు చేయమని కోరారు. అలాగే ఫిర్యాదుతో స్టేషన్‌కు వస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు తక్షణమే వారి సమస్యలపై న్యాయం చేయాలని సీఐను కోరారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి యలమందరావు. అగతవరపాడు మాజీ సర్పంచ్ తుమ్మ చిన్న పోల్ రెడ్డి, మంచాల నాగేంద్రం, గంగవరపు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు తెలిపారు.స్థానిక బాపట్ల కలెక్టరేట్‌లో పారిశ్రామిక అభివృద్ధి విధానం ,ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకత, ఆహార శుద్ధి పరిశ్రమల విధానం రూపకల్పనకు వివిధ పరిశ్రమ వర్గాల నుంచి సలహాలు సూచనలు స్వీకరించి వాటిపై జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు సమీక్షించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో లభ్యమయ్యే వనరులు, మినరల్స్ కానీ,ఆక్వా కల్చర్ కానీ, వరిపంట కాని,గ్రానైట్ ఖనిజాలు, రొయ్యల పెంపకం ఆధారంగా,గ్రానైట్ పరిశ్రమలు, రొయ్యలు, చేపలు శుద్ధి చేయు పరిశ్రమలు,రైస్ మిల్స్, ఆటోమొబైల్ స్పేర్ పార్టులు,టూరిజం సేవారంగం పరిశ్రమల ఏర్పాటుకు బాపట్ల జిల్లా చాలా అనువైన ప్రాంతం అని తెలిపారు.రాయల్ మెరైన్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సి.విజయ కుమార్ మాట్లాడుతూ మెరైన్ పరిశ్రమల స్థాపించు టకు అనుమతులు పొందుటకు నిర్దేశించిన 40 అడుగుల రోడ్డు నిబంధన కొంత సడలించాలని అభిప్రాయపడ్డారు.పరిశ్రమలకు కరెంటు కోతలు లేకుండా చూడాలన్నారు.అంతే కాక పరిశ్రమలకు ప్రభుత్వం వారు ఇచ్చు విద్యుత్ బిల్లు తిరిగి చెల్లింపు విధానం బదులుగా విద్యుత్ బిల్లు చెల్లించేటప్పుడే మినహాయింపు ఇవ్వాలన్నారు.ఎఫ్.ఏ.పి.ఎస్.ఐ.ఏ తరపున హాజరైన కె.సుబ్బారావు మాట్లాడుతూ ఈఓడిబిలో నిర్దేశించిన రిఫార్మ్స్‌ను సరళతరం చేస్తూ,కొన్ని రకముల అనుమతులను అవసరం లేకుండా ఎత్తివేయాలని తెలిపారు.నిర్దేశిత గడువులోపు అనుమతులు మంజూరు చేయలేని పక్షంలో ఆమోదం ఇవ్వాలన్నారు.పరిశ్రమలకు రుణము మంజూరు చేయుటకు బ్యాంకు వారి నిబంధనలు కూడా సరళతరం చేయాలన్నారు. పరిశ్రమలకు టాక్స్ రిఫార్మ్స్‌లో భాగంగా జీఎస్టీ ఫైలింగ్ కొరకు ప్రభుత్వం తరపు నుండి దిశానిర్దేశం చేయాలన్నారు. విదేశాలకు ఎగుమతి చేయబడిన ఉత్పత్తులకు అక్కడ మార్కెటింగ్ చేసుకొనుటకు ప్రభుత్వం వారు సహాయం చేయాలన్నారు.చీరాల ఆటోనగర్ అసోసియేషన్ నుండి ఎం.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఏపీఐఐసీ ద్వారా స్థలము కొనుగోలు చేసిన బిసి మహిళలకు కూడా ఎస్సీ, ఎస్టీ వారి లాగానే రాయితీ ఇవ్వాల న్నారు. పరిశ్రమదారులకు ఏపీఐఐసీ ద్వారా స్థల కేటాయింపు త్వరితగతిన చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ నందు మౌలిక సదుపాయములు మెరుగు పరచాలన్నారు.ఏపీఐఐసీ ద్వారా స్థల కేటాయింపులో 33 సం.లీజు నిబంధన తొలగిం చాలన్నారు.పేచరీ పరిశ్రమలకు డెడికేటెడ్ ఫీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని పేచరీ అసోసియేషన్ వారు కోరారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి టి.శిరీష మాట్లాడుతూ రైస్ మిల్లులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలన్నారు. అంతేకాక ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కొరకు ఈపీసీజీ (డిజిఎఫ్టి) వారు రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో వారి బ్రాంచులు ఏర్పాటు చేయాలన్నారు. మార్టూరు గ్రానైట్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి ఇటూరి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలకు ట్రూ అప్ చార్జీలు ఎత్తివేయాలన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పుడు ఓసిలకు కూడా ఎస్సీ, ఎస్టీ వారికీ లాగ రాయితీలు కల్పిం చాలన్నారు.గ్రానైట్ పరిశ్రమలకు విద్యుత్ రాయితీ రూ.2కు పెంచాల న్నారు. పరిశ్రమ స్థాపించి 7 ఏళ్లు దాటిన వారికీ మరల కొత్త యంత్రాలు ఏర్పాటు చేస్తూ కొత్తగా రాయితీలు కల్పించాల న్నారు. పరిశ్రమలకు రాయితీలు సకాలంలో వచ్చేలా చూడాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వై.రామ కృష్ణ కన్వీనర్‌గా వ్యవహరించారు.వివిధ ప్రభుత్వ శాఖల అధికా రులు కూడా పాల్గొన్నారు. రెవిన్యూ డివిజన్ అధికా రులు, ఈఈ, ఏపీపీసీబీ, ఎల్‌డిఎం, డిపిఓ, అసిస్టెంట్ కమిషనర్, లీగల్ మెట్రాలజీ, ఎఫ్.ఏ.పి. ఎస్.ఐ.ఏఅధ్యక్షుడు, జిల్లా రవాణా అధికారి,డిడి, భూగర్భ జలాలు, జిల్లా ఉద్యానవన అధికారి, నాబార్డ్,డిప్యూటీ కమిషనర్, వాణిజ్యపన్నుల శాఖ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనకు నిరసనగా ర్యాలీ

విశాలాంధ్ర- పొన్నూరు: పశ్చిమబెంగాల్ లోని ఆర్‌జీ కార్ వైద్య కళాశా లలో రెసిడెంట్ వైద్యురా లిపై అత్యాచార ఘట నకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు మంగళవారం పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, వైద్యశాలల డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించిన నినాదాలు చేశారు. ప్రముఖ డాక్టర్లు మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, ఇలాంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడికొండ : ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీవీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై సీడీపీఓ బి.ప్రసూన అవగాహన కల్పించారు. బాలికలకు 18యేళ్ల లోపు వివాహాలు చేసుకుంటే జరిగే అనర్థాల గురించి వివరించారు. పూర్తిగా యుక్త వయసు వచ్చినపుడు మాత్రమే వివాహాలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలపై అవగాహన ఉండాల న్నారు. బాలికలకు విద్య తప్పనిసరన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్. శ్రీలత, ప్రధానోపాధ్యా యులు ఏవీ వరప్రసాద్, ఎంవీ సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై బైండోవర్

విశాలాంధ్ర-మంగళగిరి : రౌడీ షీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యకలా పాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తన కలిగి ఉండాలని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ సూచించారు. ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు మంగళవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఎలాంటి నేరాలు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని, రౌడీషీటర్ల వద్ద నుంచి ముందస్తు చర్యల్లో భాగంగా ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున బాండ్స్ తీసు కుంటూ, మంగళగిరి తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసామని ఎస్సై తెలిపారు.

మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పొన్నూరు: మామిళ్ళపల్లి అడ్డరోడ్డు వంతెన ప్రక్కన సోమ వారం గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని పొన్నూరు రూరల్ పోలీ సులు కనుగొన్నారు. ఎత్తు సుమారు 4.5, నల్ల జాకెట్టు, మెడలో పసుపు తాడు, పసుపు లంగా ధరించి మృతదేహం సగభాగం కుళ్ళిపోయిందని రూరల్ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ కోటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ శాఖల సమావేశాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-వినుకొండ: మండలంలో అన్ని గ్రామ శాఖలు ఈ నెలాఖరికల్లా సమావేశాలు నిర్వహించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శివయ్య భవన్‌లో మంగళవారం పార్టీ వినుకొండ మండల కమిటీ సమావేశం జరిగింది. అధ్యక్షులు ధూపాటి మార్కు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బూదాల మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికై గ్రామ శాఖ కార్యదర్శి పనిచేయాలని, అలాగే అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా పనిచేయాలని, అలాగే సీపీఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26,2025కి 100 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరవేసి పండుగ వాతావరణాన్ని కల్పించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమ వరపు దావీదు, సోమవరపు కోటేశ్వరరావు, అంకారావు, గురవయ్య, సంపెంగుల సామ్సన్, మరియమ్మ, విశ్రాంతమ్మ, పిన్న బోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, మల్లవరపు గురుస్వామి, కత్తి నవీన్ పాల్గొన్నారు.

విశ్వకర్మ పీఠం నందు చండీహోమం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఏటీ అగ్రహారం '0' లైను నందు గల శ్రీ విశ్వకర్మ పీఠం నందు శ్రీ విశ్వకర్మ పీఠం, పీఠాధిపతులు యోగి మహేశ్వరా నంద చేతుల మీదుగా శ్రావణ పౌర్ణమి పున్నమి ఘడియలలో అమ్మవారికి చండీ హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మనం నిర్వహించే పూజ పునస్కారములు భక్తితో నిర్వహిస్తే ప్రతి ఒక్కరూ రానున్న ప్రకృతి విపత్తుల నుండి బయటపడవచ్చు అని తెలియపరిచారు. లోక కళ్యాణార్థమై శ్రీ విశ్వకర్మ పీఠం ద్వార అనేక హోమములు నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు ధనలక్ష్మి తెలియజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రణధీర్ ప్రతిభ

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 18న గుంటూరు జిల్లా తక్కెళ్ళ పాడులో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలకు చెందిన రాచమంటి రణధీర్ యాదవ్ ప్రతిభ కనబరిచాడు. జూనియర్, సబ్ జూని యర్ విభాగం పోటీలో 73 కేజీలు బరువును ఎత్తి ద్వితీ య స్థానాన్ని సాధించాడు. రణధీర్ యాదవ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య అభినందించారు. భవిష్య త్తులో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.